ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి వేడుకలు

విశాలాంధ్ర-అచ్యుతాపురం : దేశ అభివృద్ధికి మాజీ ప్రధాని వాజ్‌పేయి పాటుపడ్డారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజాన సన్యాసినాయుడు (బిజెపి నాయుడు) అన్నారు . గురువారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను స్థానిక బీజేపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు కూండ్రపు నాయుడుబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా బిజెపి నాయుడు మాట్లాడుతూ దేశానికి వాజ్‌పేయి చేసిన సేవలను కొనియాడారు . అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు . ఈ కార్యక్రమంలో నాయకులు జేవిఎస్ రాజు ,పల్లి రాజాబాబు , కర్రి వెంకటస్వామినాయుడు , ఎండబల్లి రాజు , బండారు నాయుడు ,భీమిని జోగినాయుడు , తురాయి శ్రీరాములు , సిరా చిరంజీవి , పెంటకోట జయ అప్పారావు , మల్ల రామజోగినాయుడు , చిన్ని రమణ ,ఎల్లపు రాజేశ్వరరావు , దొడ్డి అప్పారావు , వంకా కృష్ణారావు , కూండ్రపు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు .

ప్రజా పోరాటాలతో సిపిఐ ముందంజ

పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు

విశాలాంధ్ర-కే.కోటపాడు: ప్రజా పోరాటాలు చేయడంలో సిపిఐ పార్టీ ఎప్పుడు ముందంజలో ఉంటుందని మండల సిపిఐ కార్యదర్శి గొర్లె దేవుడు బాబు అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో సిపిఐ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పలువురు నాయకుల ఆధ్వర్యంలో జండాలను ఎగుర వేశారు. ఈ సందర్భంగా దేవుడు బాబు మాట్లాడుతూ దేశంలో వందేళ్లు పూర్తి చేసుకున్న పార్టీలు రెండే ఉన్నాయన్నారు. ఒకటి సిపిఐ కాగా రెండోది కాంగ్రెస్ పార్టీ అన్నారు. దున్నేవాడిదే భూమి అంటూ నినాదం తెచ్చింది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఈ నినాదంతోనే గతంలో కే కోటపాడు మండలంలో వందలాది ఎకరాల బంజరు భూములు బడుగు రైతులకు పంపిణీ చేయించిన ఘనత సిపిఐ పార్టీకే చెందుతుందన్నారు. ఒకపక్క కార్మికులు కర్షకుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తుంటే మరోపక్క రైతుల జీవనాడి అయిన చెరకు కర్మాగారాలను ప్రభుత్వం మరుసగా మూయిస్తుందన్నారు. ఈ ప్రాంత రైతులకే చెందిన గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మూసివేయడం దుర్మార్గమన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ రైతులకు చేసింది శూన్యమన్నారు. గ్రామాల్లో ఎందరో కూలీలకు ఉపాధి నిచ్చే ఉపాధి హామీ పథకం పేరు మార్చి మహాత్మా గాంధీని అవమానించారు అన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక కర్షక మహిళలు యువత అలుపెరుగని ఉద్యమాలు చేసి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అంతకుముందు మండలంలోని మర్రివలస గ్రామంలో రెడ్డి అప్పలనాయుడు పొంతపల్లి రామారావు ఆధ్వర్యంలోను , దాలి వలస పాత వలస గ్రామాల్లో ఆ పార్టీ సీనియర్ నాయకులు వేచలపు కాసుబాబు గొర్లే దేవుడు బాబు దమ్ము ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో సీమునిరి సూర్యనారాయణ చప్పాకోటి ఇల్లాకు రాము తదితరులు పాల్గొన్నారు.

ఉన్నావ్ ముద్దాయి బీజేపీ నేత కులదీప్ సింగ్ ను తిరిగి జైల్లో పెట్టాలి

మహిళా సమాఖ్య కార్యదర్శి బూసి పరమేశ్వరి డిమాండ్

విశాలాంధ్ర-పరవాడ: ఉత్తర ప్రదేశ్ ఉన్నావ్ మైనర్ బాలిక అత్యాచార కేసులో యావజ్జీవ శిక్ష లో ఉన్న ముద్దాయిబీజేపీ నేత కులదీప్ సింగ్ శిక్ష ను రద్దు చేసి విడుదల దారుణమని తిరిగి జైల్లో పెట్టాలనీ ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బూసి పరమేశ్వరి డిమాండ్ చేశారు. గురువారం దేశపాత్రునిపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ డిమాండు పై మహిళలు నిరసన వ్యక్తం చేసారు..ఈ సందర్భంగా పరమేశ్వరి మాట్లాడుతూ .2017 లో ఉత్తర ప్రదేశ్ ఉన్నావ్ లో అప్పటి బీజేపీ పార్లమెంటు సభ్యుడు మైనర్ బాలిక పై అత్యాచార%శీ% చేసిన ఘటన సంచలనం సృష్టించిందన్నారు. ఈ కేసు నుండి బయట పడడానికి అత్యాచార బాధితురాలి తండ్రిని సైతం లాకప్ డెత్ చేయించిన కరడుగట్టిన నేరగాడుగా కోర్టు నిర్ధారించి యావజ్జీవ కారాగార శిక్ష విధించిందన్నారు .. ఈ ముస్కరుడు తన రాజకీయ పలుకుబడి ఉపయోగించి హై కోర్టు ద్వారా నిన్న విడుదల కావడం మహిళా లోకాన్ని కలవరానికి గురి చేసిందన్నారు. ఈ ముద్దాయి బయట స్వేచ్ఛగా తిరిగితే బాధిత కుటుంబానికే కాకుండా సమాజానికి పెను ప్రమాదం అని ఆందోళన వ్యక్తం చేసారు.. డిల్లీ హైకోర్టు తీర్పు పై సుప్రీంకోర్టు సుమోటో గా స్పందించి హైకోర్టు ఆదేశాలు రద్దు చేసి రేపిస్టు కులదీప్ సింగ్ సింగార్ ను తక్షణమే కటకాల్లోకి నెట్టాలని పరమేశ్వరి డిమాండ్ చేశారు.. కే లక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బి. తులసి, రమణమ్మ, కే. రమ్య, జి .ప్రియాంక, కే.వర తదితరులు పాల్గొన్నారు..

సీపీఐ100 సంవత్సరాల పండుగకు జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) 100 సంవత్సరాల పండగను పురస్కరించుకొని గురువారం మండలంలోని వడ్డాది గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. భారత కమ్యూనిస్టు పార్టీ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు నేతృత్వంలో మండల కార్యకర్తలు రావడ వరహాలు,గని శెట్టి రాము, బాలకృష్ణ రమణ మరియు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గజపతినగరంలో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని రాజవరం శివారు గజపతినగరం గ్రామంలో ఎస్సీ కాలనీలో మిరియాల కొండయ్య ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి ఇంట్లోని గృహోపకరణాలన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. డెక్కన్ పరిశ్రమ కి చెందిన ఫైర్ ఇంజన్ వచ్చి మంటల ఆర్పే ప్రయత్నాలు చేశారు. సుమారు రెండు లక్షల పైగా ఆస్తి నష్టం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

రోలుగుంటలో ఆర్ఎస్ఎస్ హిందూ సమ్మేళనం

విశాలాంధ్ర-రోలుగుంట: రోలుగుంటలో ఆర్ఎస్ఎస్ స్థాపన వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. రోలుగుంటతో పాటు మండల పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హిందువులు హాజరై దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభంలో దేశభక్తి గేయాలు అలరించాయి. ప్రధాన అతిథిగా పాల్గొన్న భారతీయ సహధర్మ జాగరణ ప్రముఖుడు ఆలే శ్యాం కుమార్ హిందూ ధర్మ విలువలు, దేశభక్తి, పౌరధర్మంపై ప్రసంగించారు. భజనలు, సాంప్రదాయ నృత్యాలు, కోలాటాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమం విజయవంతానికి నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలలో మార్పు తీసుకురావడమే లక్ష్యం

ట్రాఫిక్ సీఐ ఎం. వెంకటనారాయణ

విశాలాంధ్ర-అనకాపల్లి: ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, అవగాహన కల్పిస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకట నారాయణ తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనదారులకు అవగాహన, కౌన్సెలింగ్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన "ఏఎన్‌పి ఆర్ కెమెరాల "ద్వారా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఈనెల 24న 36మంది వాహనదారులను గుర్తించి, చలానాలు జారీ చేయడం జరిగిందని సీఐ తెలిపారు.వారికి గురువారం ప్రత్యేక కౌన్సెలింగ్ అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఆధునిక" ఏఎన్ పీఆర్ కె మెరాల" ద్వారా హెల్మెట్ లేకపోవడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జం పింగ్ వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిని సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించామని వారిని పిలిపించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం వల్ల కలిగే ప్రమాదాలు , ప్రాణ నష్టం గురించి వివరించినట్లు సీఐ వెంకటనారాయణ తెలిపారు. కేవలం జరిమానాలు విధించడమే పోలీసుల ఉద్దేశ్యం కాదని, వాహనదారులలో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడమే ఈ "రియలైజేషన్" కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇకపై ప్రతి వాహనదారుడి కదలికలు కెమెరా నిఘాలో ఉంటాయని, నిబంధనలు అతిక్రమిస్తే స్వయంచాలకంగా చలానాలు జనరేట్ అవుతాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని,మీ ప్రయాణం సురక్షితంగా ఉండాలన్నదే జిల్లా పోలీసు యంత్రాంగం ఆకాంక్ష అని అన్నారు.ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించి, అతి వేగాన్ని నియంత్రించుకోవాలి" అని కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ విభాగం సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

వాజ్ పేయి జీవితం స్ఫూర్తిదాయకం

బిజెపి సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు

విశాలాంధ్ర-సబ్బవరం: మాజీ ప్రధాని, దివంగత నాయకుడు, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయ్ జీవితం తెరిచిన పుస్తకం అని.. ప్రతి పేజీ స్ఫూర్తి దాయకం అని బిజెపి సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు అన్నారు. మండలంలోని స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో పెందుర్తి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామానాయుడు ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వాజ్పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత మాజీ ప్రధాన మంత్రివర్యులు అటల్ బిహారీ వాజ్పేయి భారతదేశం అభివృద్ధి పదంలో ఉండాలంటే జాతీయ మార్గాలైన నేషనల్ హైవేస్ నిర్మాణం చేపట్టి దేశాభివృద్ధికి పునాదులు వేశారు, పోక్రాన్ అణుపరీక్షలు జరిపి ప్రపంచానికి భారతదేశం అణుశక్తి కలిగిన దేశంగా తెలిపారని చెప్పారు. అనంతరం సబ్బవరం గవర్నమెంట్ హాస్పటల్లో రోగులకి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 95 వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సరగడం శంకరరావు, అంతకాపల్లి ఎంపీటీసీ చొక్కాకుల గోవింద, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గౌటివాడ సామ్రాట్, బిజెపి పార్టీ చినముసిడివాడ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్, పరవాడ మండల పార్టీ అధ్యక్షుడు పిల్లా సతీష్ , సబ్బవరం మండలం ప్రధాన కార్యదర్శి మండల చక్రవర్తి, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు భూపతి అప్పారావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనాలపై కేసు

విశాలాంధ్ర -పాయకరావుపేట: పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న రెండు బొలెరో వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు సీఐ అప్పన్న తెలిపారు. పట్టుకున్న వాహనాల్లో ఉన్న 27 పశువులను గోశాలకు తరలించినట్లు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా పశువులను అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పిడి యాక్టులు నమోదు చేస్తామని, పి.ఎల్.పురం మార్కెట్ యార్డ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, జాతీయ రహదారిపై దందాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ అప్పన్న తెలిపారు.

రెండు బైక్‌లుఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలు...

విశాలాంధ్ర-రావికమతం: బి.ఎన్ రోడ్డు మార్గం లో టి.అర్జాపురం శివారు చిలకవాని పాలెం ఇటుకల బట్టీ దగ్గర రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు వ్యక్తులు గాయపడ్డాడు. కొత్తకోట ఎస్ ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు మేరకు వి.మాడుగుల మండలం కింతలి వల్లాపురానికి చెందిన కోన జగ్గారావు, పొంగలిపాకకు చెందిన శెట్టి నాయుడు గురువారం ద్విచక్ర వాహనం పై నర్సీపట్నం వైపు వెళ్తున్నారు. కాకినాడ జిల్లా దేవుడి అన్నవరంకు సమీపంలోని ధర్మవరానికి చెందిన షేక్ మీరా సాహెబ్, వమ్మవంగికి చెందిన వాసు ద్విచక్ర వాహనంపై పాడేరు వెళ్తున్నారు. ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్లు చిలకవానిపాలెం ఇటుకల బట్టి దగ్గర ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో షేక్ మీరా సాహబ్, వాసుకు చేతికి, శరీరం పైనా తీవ్రగాయాలు తగిలాయి.సమాచారం అందుకున్న కొత్తకోట పోలీసులు క్షతగాత్రులను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి క్షత గాత్రుల నుంచి ఎటువంటి ఫిర్యాదు అందలేదని, కేసు నమోదు చేయలేదని కొత్తకోట ఎస్.ఐ శ్రీనివాస్ తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-కశింకోట : మండలంలోని కన్నూరు పాలెం సబ్ స్టేషన్ పరిధిలో 33/11కేవి కన్నూరుపాలెం రూరల్ ఫీడర్ మరియు 11కేవి కన్నూరు పాలెం అగ్రికల్చర్ మరియు 11కేవి ఇండస్ట్రియల్ ఫీడర్ పరిదిలో పిఎం ఐ మరియు మెయింటెనెన్స్ పనులు కారణంగా నేడు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కన్నూరు పాలెం, పాత కన్నూరు పాలెం, తీడా, చరకాం, అడ్డం, జి భీమవరం, సుందరయ్య పేట, ఆనందపురం, ఎల్. కొత్తూరు, కొత్తఅచ్చర్ల, అచ్చర్ల, కచ్చులపాలెం, సింగవరం, మోసయ్యపేట, గోకవానిపాలెం పరిదిలో గల గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని అలాగే 24 గంటలు వ్యవసాయ విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని,ఆయా గ్రామాల వినియోగదారులు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ,ఎస్. రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

రాంబిల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

విశాలాంధ్ర-రాంబిల్లి : క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది ప్రేమ, క్షమ, త్యాగం, సేవ అనే విలువలను మన జీవితాల్లో నాటే మహా పర్వదినమని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. బుధవారం రాంబిల్లి మండలం కొత్తపేట చర్చ్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చర్చ్ పెద్దలు, పాస్టర్లు ఎమ్మెల్యేని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు, క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు జననం రాజమహల్ లోనో, బంగారు భవనాల్లోనో జరగలేదని అన్నారు. సామాన్యుల మధ్య పశువుల పాకలో ఆయన జన్మించడం ద్వారా అహంకారం కంటే 'వినయం' గొప్పదని ప్రపంచానికి చాటిచెప్పారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల అభివృద్ధికి, చర్చిల నిర్మాణానికి, పండుగ కానుకలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ క్రిస్మస్, రాబోయే నూతన సంవత్సరం ప్రతి ఇంటా కొత్త వెలుగులు నింపాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో క్రైస్తవ సోదరులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కూలడానికి సిద్ధంగా గోవాడ వంతెన

అత్యంత ప్రమాదకర స్థితిలో

బిక్కుబిక్కుమంటూ ప్రయాణం



విశాలాంధ్ర-చోడవరం: చోడవరం-అనకాపల్లి బి.ఎన్ రోడ్డులో శారదా నదిపై గోవాడ వద్ద గల ప్రధాన వంతెన శిధిల స్థితికి చేరుకొని కూలిపోవటానికి సిద్ధంగా ఉందని స్థానికులు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. చోడవరం, మాడుగుల, ఏజెన్సీ ప్రాంత ప్రజలు అనకాపల్లి..., విశాఖపట్నం చేరేందుకు ప్రధాన రహదారిలో గోవాడ వద్ద వంతెన అతి కీలకమైనది. ఇసుక అక్రమ తవ్వకాలతో వంతెన ప్రధాన పిల్లర్లు బయటకు తేలిపోయాయి. వంతెన పై రక్షణ గోడలు కూడ, వాహనాలు ఢీ కొట్టడంతో రక్షణ లేదు. వంతెన పటిష్టతకు చర్యలు లేకపోవడంతో కూలేందుకు సిద్ధంగా ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణీకులు బిక్కు బిక్కు మంటూ వెళ్తున్నారు. అధికార టిడిపి, కూటమి ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు తక్షణమే గోవాడ వంతెన మరమ్మత్తులు చేపట్టాలని తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రజాసంఘాలవారు విజ్ఞప్తి చేస్తున్నారు

సిపిఐ శత వసంతాల వేడుకలను జయప్రదం చేయండి

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బాలేపల్లి వెంకటరమణ

విశాలాంధ్ర-గొలుగొండ : మతం మత్తు, కులంపిచ్చితో అణగారిని ప్రజానీకానికి తీవ్ర నష్టం -విద్యార్థి ప్రజా మేధావులు ఆలోచన చేయాలి. గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామం అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఘటనలో ఈనెల 26న సీపీఐ ఆవిర్భావ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు సుర్ల శ్రీరామమూర్తి పతాకవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ సిపిఐ ఎర్రజెండా సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఈ దేశంలో సామాన్య ప్రజలకు శ్రామికవర్గాలకు కొంత మేరకు ప్రయోజనం కలిగింది అయితే సాధించుకున్న విజయాలకు తూట్లు పొడిచేందుకు,రాజ్యాంగ చట్టాల పైన నేటి పాలకులు చేయని ప్రయత్నమంటూ లేదు ప్రపంచంలో మన దేశ ఆర్థిక వ్యవస్థ నాలుగో స్థానానికి చేరిందని చెప్పే మాటలు బూటకమని తలసరి ఆదాయంలో 140వ స్థానంలో ఉన్నదని వెల్లడయ్యింది నిరుద్యోగం తారాస్థాయికి చేరింది విద్యా, వైద్యం వ్యాపార సరుకుగా మారిపోయాయి మత ఉన్మాదం రాజ్యమేలుతుంది ప్రజల సామాజిక ఐక్యత అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకున్నది దేశ రాజ్యాంగ మౌలిక స్వరూపమే ప్రమాదంలో పడింది దేశ సంపద అందరికీ సమానం కులం మతం చూడం అని మాయమాటలు చెప్పి 14 సంవత్సరాల పాలన ఆర్ఎస్ఎస్ విధానాలతో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం దుర్మార్గమని ప్రజానీకం తెలుసుకోలేనంత కాలం చాప కింద నీరుల మోడీ,అమిత్ షా జోడి బ్రిటిష్ ప్రభుత్వం కన్నా ప్రమాదంలో పడే అవకాశం ఉంది అని బాలేపల్లి వెంకటరమణ విమర్శించారుఈ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీనే దున్నేవానికే భూమి నినాదంతో భూస్వామ్య విధానాన్ని రద్దు చేయాలని రైతుల పక్షాన నిలిచింది. పేద రైతులందరికీ భూమిపై హక్కులను సాధించి పెట్టింది కమ్యూనిస్టు పార్టీనే. డిసెంబర్ 26 న రేపు అన్ని శాఖలలో పతాకవిష్కరణ చేసి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, సిపిఐ మండల కార్యదర్శి జి.రాధాకృష్ణ, కిల్లాడ అప్పలనాయుడు, మర్రి అప్పలనాయుడు, కె.రాము, ఎ.అప్పలనాయుడు, ఎల్. సత్తిబాబు, ఎమ్.నాయుడు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా వాజపేయి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-వి.మాడుగుల : భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు మాడుగుల బస్టాండ్ ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ ప్రజలు గర్వపడేలా భారతదేశం శక్తివంతంగా ఉండాలని ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామిగా నిలవాలని ఆయన కోరుకున్నారని పలువురు బిజెపి నేతలు అన్నారు. అనంతరం దేశానికి ఆయన చేసే సేవలు గురించి పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుట్టా గంగయ్య, వడ్డాది వరలక్ష్మి, మండల సంతోషి సుబ్బలక్ష్మి, మండల వాసు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లవిల్లి రాజేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ, బిజెపి మండల అధ్యక్షులు మెలిపాక స్వామి, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి రొబ్బి మహేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మండల సతీష్, బిజెపి మండల అధ్యక్షులు మెలిపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

దార్లపూడి రామాలయం సంప్రోక్షణ పూజ



విశాలాంధ్ర -యస్.రాయవరం: మండలంలో దార్లపూడి గ్రామంలో ఉన్న రామాలయం అభివృద్ధి చేయడం తో సంప్రోక్షణ చేసి దర్శనాలు ప్రారంభించారు .గురువారం పురోహితులు ప్రత్యేక పూజలు ,హెూమం నిర్వహించారు .శ్రీ హనుమాన్, సీతా రామ లక్ష్మణ ,వినాయకుడు కు పూజలు చేశారు .స్వామివారి ని నర్సీపట్నం డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు ,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ,సిఐ ఎల్. రామకృష్ణ ఎస్సై ఏ.విభూషణ్ రావు,మాజీ ఎంపీపీ వై .వినోద్ రాజు ,మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం ,కొరుప్రోలు పిఎసిఎస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ ,అల్లు నరసింహమూర్తి ,వైసీపీ నాయకులు శ్రీపతిరాజు ,అద్దేపల్లి నూకినాయుడు సర్పంచ్లు కర్రి సత్యనారాయణ ,సుభాషిని దర్శించుకున్నారు .అనంతరం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయడంతో భక్తులు వచ్చి అన్నప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోలిశెట్టి పెద ఈశ్వరరావు ,పోలిశెట్టి శ్రీను ,బేతాబత్తుల రాము ,అల్లం చిట్టిబాబు ,బాబి తదితరులు పాల్గొన్నారు .

గోవాడ సుగర్స్ వద్ద రైతు కార్మిక సంఘాల నిరసన ప్రదర్శన

పాత బకాయిల చెల్లింపు, చెరకు గానుగాడే వరకు పోరాడతాం

విశాలాంధ్ర-చోడవరం: పాత బకాయి చెల్లింపులు, చెరకు గానుగాట జరిపే వరకు అవిశ్రాంత పోరాటం చేస్తామని గోవాడ సుగర్స్ వద్ద అఖిలపక్షాలు, రైతు, కార్మిక సంఘాలు గురువారం నిరసనలకు దిగారు ఏ.పి. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు అధ్యక్షతన జరిపిన నిరసనలల్లో మాట్లాడుతూ సుమారు 60 సంవత్సరాల చరిత్ర కలిగి, చోడవరం మాడుగుల నియోజకవర్గాల్లోని కార్మిక కర్షకుల సహకారంతో అన్ని రంగాల్లో లాభాల్లో నడిచే షుగర్ ఫ్యాక్టరీను, కూటమి ప్రభుత్వ అనాలోచిత చర్యలతో మూతపడే పరిస్థితి దాపురించిందన్నారు. ఫ్యాక్టరీ సభ్య రైతులకు, కార్మికులకు సుమారు 35 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని, దీనిపై రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు నిమ్మకు నీరు ఎత్తినట్ల ఉన్నారని ..., ఈ నేపథ్యంలో కార్మిక కర్షక సంఘాలు రిలే నిరాహార దీక్షలు చేపట్టడానికి సిద్ధమవ్వగా, అనుమతులు రానివ్వకుండా టిడిపి, కూటమి నాయకులు, ఎమ్మెల్యేలు అడ్డుపడుతున్నారని తెలిపారు. గోవాడ సుగర్స్ ను పూర్తిగా నిర్వీర్యం చేయాలనే ఆలోచన తో ఉన్నారని, స్థానిక ఎమ్మెల్యేకు భారీ మెజార్టీని ఇచ్చి గెలిపించిన కార్మికులు, కర్షకులు, ప్రజల సమస్యలను పట్టించుకోవడం మానేశారని తెలిపారు. ప్రజా సమస్యలను పెడచెవిని పెడుతున్న చోడవరం మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యేలు తగిన మూల్యం చెల్లించుకోవలసిన పరిస్థితి ఏర్పడతుందని తెలియజేశారు. ది లక్ష్మీపురం పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు శానాపతి సత్యారావు మాట్లాడుతూ కార్మిక కర్షక ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఏడవాక సత్యారావు మాట్లాడుతూ రైతు, కార్మిక కుటుంబాలు రోడ్డు ని పడే పరిస్థితి ఏర్పడిందని తక్షణమే బకాయిలు చెల్లించి క్రషింగ్ ప్రారంభించాలన్నారు. సోమిరెడ్డి నాయుడు మాట్లాడుతూ రెండు నియోజకవర్గాల్లో లక్షకు పైగా కార్మిక కర్షక కుటుంబాలు షుగర్ ఫ్యాక్టరీ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, షుగర్ ఫ్యాక్టరీ చెరుకు క్రషింగ్ జరపక పోతే నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని అన్నారు. రైతు కూలీ సంఘం నుండి కోన మోహన్ మాట్లాడుతూ తాటాకులు చప్పుడు తో ఉద్యమాల్ని ఆపలేరని అన్నారు. ప్రజా సంఘం నాయకులు వరప్రసాద్ మాట్లాడుతూ రైతులు అందరూ ఒక తాటిపైకి వచ్చి మన ఫ్యాక్టరీని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నందున మన ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలంటే ఫ్యాక్టరీ నడిచే విధంగా చేయాలని అన్నారు. శరగడం రామ్ నాయుడు మాట్లాడుతూ కార్మికులు కు జీతాలు లేక ఆకలి కేకలతో అలమటిస్తున్నారని, ఫ్యాక్టరీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యేలకు తిండి, నిద్ర ఎలా పడుతుందని అన్నారు. బెన్నవోలు సర్పంచ్ మూడెడ్ల శంకర్రావు మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, కోపరేటివ్ సొసైటీలను పూర్తిగా నాశనం చేస్తున్నాయని, రానున్న కాలంలో కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీపట్నం సర్పంచ్ పల్లేల వరహాలు బాబు, ఏపీ చెరుకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు వెంకటరమణ (కాసుబాబు), బాయిశెట్టి రమణ, సుంకర వరహాల నాయుడు, పొట్నూరు అప్పలరాజు, వి.వి శ్రీను, గండి నాయన బాబు, రాయి సూరిబాబు, ఆళ్ల రామకృష్ణ, గోవిందు, చౌడువాడ, చుక్కపల్లి, కండేపల్లి తదితర ప్రాంతాల చెరకు రైతులు తదితరులు పాల్గొన్నారు.

జమాదులపాలెంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

విశాలాంధ్ర-కశింకోట: మండలం లోని జమాదుల పాలెం గ్రామంలోని అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కరక సోమినాయుడు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, మాజీ మంత్రి, గుడివాడ అమర్నాథ్, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ మలసాల రమణారావు, గండి రవి,ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, జడ్పిటిసి దంతలూరు శ్రీధర్ రాజు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మలసాల కిషోర్, మళ్ళ బుల్లిబాబు విచ్చేశారు. వారికి ఏసుక్రీస్తు ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో, వైయస్సార్సీపి నియోజకవర్గ నాయకులు, సర్పంచలు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-మునగపాక: మునగపాక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శు క్రవారం మరమ్మతు పనులు చేపట్టనున్న నేపథ్యంలో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఈఈ రామకృష్ణ తెలిపారు.ఈ కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు మునగపాక,నాగులపల్లి,ఉమ్మలాడ, ఒంపోలు, అరబుపాలెం, తిమ్మరాజుపేట, వాడ్రాపల్లి,పాత నాగవరం,కొత్త నాగవరం గ్రామాలకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.వినియోగదారులు సహకరించాల్సిందిగా ఈఈ రామకృష్ణ కోరారు.

గొలుగొండ ఫెయిత్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-గొలుగొండ : గొలుగొండ మండల కేంద్రంలో ఉన్న ఫెయిత్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పాస్టర్ జి. నతనియేలు, పాస్టర్ జి. ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ వాక్య సందేశాన్ని అందజేశారు. ప్రేమ, శాంతి, సేవాభావమే క్రిస్మస్ సందేశమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చర్చ్ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులకు చీరలు, రగ్గులు పంపిణీ చేసి మానవతా సేవలను చాటుకున్నారు. చిన్నారులు ప్రదర్శించిన నాట్యాలు, నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శాంటా క్లాజ్ వేషధారణలో చిన్నారులు, యువకులు చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, గొలుగొండ సర్పంచ్ కసిపల్లి అప్పారావు, సీనియర్ నాయకులు కుత్సం లక్ష్మినారాయణ, టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భూపతి లోవరాజు, అంబేద్కర్ ఇండియన్ మిషన్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు సరమండ వీరబాబు, బొర్రా రాజుబాబు, గండేపల్లి రాము తదితరులు పాల్గొన్నారు. అలాగే గొలుగొండ, కొత్తమల్లంపేట, పప్పుశెట్టిపాలెం, అమ్మపేట, గాదంపాలెం గ్రామాలకు చెందిన యువత, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

అనకాపల్లి పార్లమెంట్ టీడీపీ కార్యదర్శిగా ఈపు అప్పలరాజు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని అసకపల్లి పంచాయితీ శివారు ఎరుకు నాయుడుపాలెం గ్రామానికి చెందిన ఈపు అప్పలరాజుకు అనకాపల్లి పార్లమెంట్ టీడీపీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను అసకపల్లి గ్రామ పంచాయతీ శివారు ఎరుకు నాయుడు పాలెం లో 2006 నుండి 2008 వరకు అసకపల్లి టీడీపీ గ్రామ పంచాయతీ ప్రధాన కార్యదర్శి పని చేసానన్నారు. 2009 లో మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గా, 2012లో జిల్లా తెలుగు యువత కార్యదర్శి గా పని చేశానన్నారు. 2017లో అనకాపల్లి పార్లమెంట్ టీడీపీ బీసీ సెల్ ప్రచార కార్యదర్శి గా పని చేశానన్నారు. 2018 లో అనకాపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహించగా, 2025లో అనకాపల్లి పార్లమెంట్ టీడీపీ కార్యదర్శి నియమితులయినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తనకు ఈ పదవి దక్కినందుకు పెందుర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి కి, బర్నికాన సాయినాథ రావు కి, మండలం తెలుగుదేశం పార్టీ నాయకులకు, మండల సమన్వయ కమిటీ సభ్యులుకు, అసకపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తన పై నమ్మకం ఉంచి పదవీ ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో అంతా ప్రయాణించాలి

అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ

విశాలాంధ్ర-మునగపాక: ప్రేమను పంచడమే క్రీస్తు సందేశమని, ఏసు క్రీస్తు చూపిన శాంతి మార్గంలో అంతా ప్రయాణించాలని అనకాపల్లి పార్ల మెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ అన్నారు. మండలంలో గంగాదేవిపేట గ్రామంలో క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మూలపేట గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు,ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర,మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్రావు,నరాలశెట్టి సూర్యనారాయణ,రాజాన బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మంగవరంలో హిందూ సమ్మేళనం

విశాలాంధ్ర -పాయకరావుపేట: మండలం లోని మంగవరం గ్రామంలో హిందూ సమరసతా సేవాసంస్థ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహిరాజ్వల ఆశ్రమం వ్యవస్థాపకులు భగవాన్ శ్రీ బాబా మహాదేవ్ పాల్గొన్నారు. గ్రామంలోని శ్రీ నూకంబికా అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సుమారు వెయ్యి మందితో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పరిసర గ్రామాలకు చెందిన భజన బృందాలు, కోలాట బృందాలు, ఆయా గ్రామాల నాయకులు, భక్తులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సభ నిర్వహించి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగతా శ్రీనివాస్, దేవవరపు ఆనంద్ కుమార్, వంగలపూడి రామారావు, కట్టా వీరబాబు, వేముల వెంకటరమణ, కొనే శివ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

చొక్కాకుల వెంకటరావు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని అంతకా పల్లి పంచాయతీ, రావులమ్మపాలెం గ్రామం లో ఎంపీటీసీ 5లక్షల నిధులతో సబ్బవరపు రామునాయుడు ఇంటి దగ్గర నుంచి గెడ్డవరకు (మేడపురెడ్డి వారి వీధి) సి సి రోడ్డు నిర్మాణం పనులను భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు,ఎంపీటీసీ చొక్కాకుల గోవింద ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతులకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రొంగలి దేముడుబాబు, సబ్బవరపు మనోహర్ గాంధీ, జనసేన నాయకులు సబ్బవరపు రమణ, పల్లా రమణ, సబ్బవరపు చిన్నమనాయుడు, సబ్బవరం కోపరేటివ్ బ్యాంక్ కార్యదర్శి గొంప పెద రమణ, గొంప ముత్యాలనాయుడు (హైటెక్) జక్కాన శ్రీరామూర్తి, జక్కాన సూర్యనారాయణ, మేడపురెడ్డి పైడితల్లి, మేడపురెడ్డి బ్రహ్మయ్య, కిల్లి సూర్యనారాయణ, రొంగలి వెంకటరావు, సబ్బవరపు దాసు, సబ్బవరపు కాసు, గొంప దేవుడుబాబు, సబ్బవరపు కనకారావు, సబ్బవరపు రమేష్, సబ్బవరపు నరసింహమూర్తి, చొక్కాకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు ఎస్సీ కాలనీలో నూతన బోరుబావి ప్రారంభం

విశాలాంధ్ర-రోలుగుంట: రోలుగుంట మండలం కొవ్వూరు ఎస్సీ కాలనీలో ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు గురువారం నూతన బోరుబావిని ప్రారంభించారు. ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ యర్రంశెట్టి కాంతమ్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి బోరు తవ్వకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసులకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి పనులు మరింత చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి భజన పోటీల పోస్టర్ ఆవిష్కరణ

– పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుందరపు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో నాగుల పల్లి గ్రామంలో ఈనెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఏర్పాటు చేస్తున్న జిల్లాస్థాయి భజన పోటీల పోస్టర్ను యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యుల సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి పిఏసిఎస్ చైర్ పర్సన్ యల్లపు వెంకట భాస్కరరావు,పెతకంశెట్టి రాజునాయుడు,శరగడం సత్యనారాయణ,కర్రి వాసు,గుల్లిపల్లి హరి పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-యస్ .రాయవరం :మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు .గురువారం మండలంలో ధర్మవరం ,పెనుగొల్లు ,అడ్డరోడ్డు ,దార్లపూడి ,యస్ .రాయవరం తదితర గ్రామాల్లో చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు .పేదలకు సహాయం చేయడం ,సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు .పలువురు శుభాకాంక్షలు తెలిపారు .

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలో క్రిస్మస్ వేడుకలు పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని క్రిస్టోఫర్ ది ఇంటీరియర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డానియల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, టిడిపి మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, వేములపూడి అప్పారావు, నెలపర్తి నాగేశ్వరరావు, నెలపర్తి అర్జున్, మోసా సతీష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పెంటకోట గ్రామంలో క్రిస్మస్ పురస్కరించుకొని వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు ఇంటి వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో చేపల తాతాజీ, బోడపాటి గోవింద్, తెరపల్లి చంటి బాబు, మేడిశెట్టి ఆనంద్, కాకడ కృష్ణ, చొక్కా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో షాలేం చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమత సిడి ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ కే.యోహాను, ప్రేమలత, పాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయవాది, టెలికాం అడ్వైజర్ కమిటీ సభ్యులు కువల కుమార్ ను ఘనంగా సన్మానించారు.

అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికారి ప్రతినిధిగా రేసుపూడి రమణ.



విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని ఇరువాడ పంచాయితీ శివారు గణపతి నగర్ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, అనకాపల్లి జిల్లా టిడిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రేసుపూడి రమణ కు అనకాపల్లి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికారి ప్రతినిధిగాఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి పదవీ ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు. అలాగే తనకు ఈ పదవి దక్కినందుకు పెందుర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి కి , బర్నికాన సాయినాథ రావు కి, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గండి ముత్యాల నాయుడు కి,మండలం తెలుగుదేశం పార్టీ నాయకులకు , మండల సమన్వయ కమిటీ సభ్యులుకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో రికార్డులు పరిశీలించిన డీఎస్పీ

విశాలాంధ్ర-పాయకరావుపేట.: పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో నర్సీపట్నం డి.ఎస్.పి. శ్రీనివాసరావు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించాలని, జాతీయ రహదారిపై సక్రమంగా విధులు నిర్వహించాలని, ట్రాఫిక్ ను అదుపులో ఉంచాలని తదితర ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ జి.అప్పన్న, ఎస్సైలు పురుషోత్తం, ఆలీ, ఏఎస్ఐలు గోవిందరావు, నాయుడు బాబు, సిబ్బంది పాల్గొన్నారు. ..

వాడవాడలా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని వాడవాడలా గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక కేథలిక్ చర్చి లో గురువారం అత్యంత అటహాసంగా జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా క్రైస్తవ భక్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రపంచ చరిత్రలో క్యాలెండర్ ఇయర్ క్రీస్తు జననాన్ని గుర్తు చేస్తుందని, అప్పటి నుంచి క్రీస్తు శకం, క్రీస్తు పూర్వం అనే విధానం చరిత్ర చెబుతోందన్నారు. ఈ సందర్భంగా చర్చి పారిస్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన నిరుపేదలకు నిత్యవసర సరుకులు, చీరలు, కేకులు పండ్లు పంపిణీ చేశారు. అలాగే అంతకాపల్లి పంచాయతీ శివారు ఉన్న గ్రేస్ ఆఫ్ గాడ్ చర్చిలో మినిస్ట్రీస్ అండ్ ట్రస్ట్ అధ్యక్షుడు పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బిజెపి సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతి నెల నిర్వహిస్తున్న హత్తుకునే చేతులు కార్యక్రమంలో భాగంగా 30 మంది కి నిరుపేదలకు నిత్యవసర సరుకులు, ప్రయాణ ఖర్చులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ ఃజేశారు. అలాగే కల్వరి అపోస్తలిక్ చర్చిలో బిషప్ డాక్టర్ ఎం. జాన్ పాల్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వందమంది నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేద్దం ప్రసాద్, ఎంపీపీ బోకం సూర్యకుమారి, ఎంపీటీసీ లు చొక్కాకుల వెంకటరావు,బయలుపూడి దేముడు, ఉగ్గిన రాము, జనసేన పార్టీ నేతలు కర్రికనకరాజు,బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ, భరణి కాన సాయినాథరావు, ఆడారి నాగరాజు, రోమాల చంద్రశేఖర్, సాలాపు వెంకటేశ్వరరావు, బంతి కోళ్ల పద్మ, గొర్లి కుమారస్వామి, పల్లా రమణ, మేడపాటి రాము టి. శేఖర్, తమరాన సత్యనారాయణ, మంగరాజు తదితరులు పాల్గొన్నారు. ..

కశింకోట లో ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ ఛానల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు 'ఆళ్ల' జన్మదిన వేడుకలు

ప్రతి ఏడాదిలాగే. క్రైస్తవ చర్చిల్లో పలు సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-కశింకోట: సీనియర్ పాత్రికేయులు, ఏపీయుడబ్ల్యుజే ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆళ్ల వెంకట అప్పారావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రతి ఏడాది లాగే పలు చర్చిల్లో దుప్పట్లు పంపిణీ చేశారు. కశింకోట సత్తెమ్మ కాలనీలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం కశింకోట లో పాత్రికేయులు, వెంకట అప్పారావు మిత్రులు పలువురు కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవుల పర్వదినమైన క్రిస్మస్ నాడు జన్మించి క్రిస్మస్ వేడుకలతో పాటు జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఆ కారణం చేతే తాను ప్రతి పుట్టినరోజు నాడు పలు చర్చిల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా తన ఆరాధ్య దైవం శిరిడి సాయినాథునికి ఎంతో ఇష్టమైన గురువారం నాడు ఈ ఏడాది పుట్టినరోజు రావడం చాలా అదృష్టమన్నారు. వెంకట అప్పారావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిం చాలని కోరారు. ఈ సందర్భంగా వెంకట అప్పారావు మాట్లాడుతూ తన పుట్టినరోజును ఇంత ఘనంగా జరిపించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు .పాత్రికేయుల సంక్షేమానికి ఏపీయూడబ్ల్యూజే సంస్థ తరఫున తన వంతుగా, తన శక్తి మేరకు కృషి చేస్తానని అన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు భాను, పెనుమత్స కృష్ణంరాజు, మద్దాల రాంబాబు, శిలపరశెట్టి, ప్రసాద్ భీమరశెట్టి గణేష్, మురుగితి శ్రీను, రేఖా శ్రీనివాసరావు,నంబారు సత్యారావు, మున్నా, రామచంద్రరావు, మూర్తి, పావాడ సన్యాసిరావు, మణికుమార్, శ్రీను, గంగరాజు, ఏవైఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

ఇకపై ప్రతిరోజూ జనవాణి కార్యక్రమం

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి

జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర

విశాలాంధ్ర -నర్సీపట్నం: నర్సీపట్నం నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకెళ్లేందుకు జనసేన పార్టీ మరింత ప్రజాస్వామ్యబద్ధమైన విధానాన్ని అమలు చేస్తోందని, ఇందులో భాగంగా ఇకపై ప్రతిరోజూ జనవాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర వెల్లడించారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని రామారావు పేటలో ఉన్న నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జనవాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు వంటి అంశాలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. జనసేన పార్టీ ప్రజల నుంచి పుట్టిన పార్టీ, ప్రజలే మా బలమని, వారి సమస్యలు వినడమే కాకుండా, వాటిని పరిష్కరించేందుకు నిరంతరం పోరాటం చేయడమే మా ధ్యేయమని పేర్కొన్నారు. జనావాణి కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా అనుసంధానం పెంచుకుంటామని అన్నారు.

జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చూపిస్తున్న మార్గదర్శకత్వంలో పార్టీ అన్ని స్థాయిల్లో ప్రజలకు చేరువ అవుతుందని సూర్యచంద్ర తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయ ఆశయ సాధనకు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మేమంతా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

ప్రధాన సమస్యలపై వినతులు

జనావాణి కార్యక్రమంలో ప్రజలు తాగునీటి సమస్యలు, రోడ్ల దుస్థితి, పారిశుధ్యం, విద్యుత్ సమస్యలు, పింఛన్లు, ఇళ్ల పట్టాలు, ఉపాధి హామీ పనులు, మున్సిపల్ సేవల లోపాలు వంటి అనేక అంశాలపై వినతులు అందజేయవచ్చని తెలిపారు. వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు ఈ జనావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని జనసేన నాయకులు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే లక్ష్యంగా జనసేన పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు పంచాడ హరినాథ్, అల్లాడ సురేష్, గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, నాయకులు మాకిరెడ్డి చంటిబాబు, మాకిరెడ్డి వెంకటరమణతదితరులు పాల్గొన్నారు.

స్థల వివాదంలో ఇరు వర్గాల మధ్య కొట్లాట...

ఇరు వర్గాల్లోని ముగ్గురుకి తీవ్ర గాయాలు....

విశాలాంధ్ర-రావికమతం: రావికమతం మండలంలోని కొత్తకోటలో ఇంటి స్థలం వివాదంపై ఇరు వర్గాలు మధ్య జరిగిన కొట్లాట జరిగింది. ఈ వివాదం లో పరస్పరం దాడులు చేసుకున్నారు. తలలపై రక్తమోడేలా కొట్టుకున్నారు. ఈ ఘటనలో ఇరు వర్గాల్లోని ముగ్గురు గాయపడ్డారు. కొత్తకోట ఎస్.ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు మేరకు.. కొత్తకోటకు చెందిన అడ్డూరి ఆనంద్, కలం రాజమోహన్ కుటుంబాల మధ్య కొన్నాళ్లుగా ఇంటి స్థల వివాదం నడుస్తోంది. సర్వే నెంబరు 218లోని 206 గజాల ఇంటి నివేశిత స్థలాన్ని అడ్డూరి ఆనంద్ కుటుంబీకులు 1947 లో కొనుగోలు చేశామని చెబుతు న్నారన్నారు.అదే సర్వే నెంబరులోని 780 గజాలు ఖాళీ స్థలాన్ని 2016లో శ్యామల అనే మహిళ దగ్గర కొనుగోలు చేసి ఆమేరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు కలం రాజా మోహన్ చెబుతున్నారు. దీనిపై ఇరు కుటుంబాల మధ్య గత కొన్నాళ్లుగా వివాదం నడుస్తోంది. రాజమోహన్ కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నా డు. గురువారం వివాదస్పద స్థలంలో రాజ మోహన్ ఇంటి నిర్మాణం చేపడు తుండగా అడ్డూరి ఆనంద్, అతడి తండ్రి భూలోక వెళ్లి అభ్యంతరం తెలిపారు. దీంతో ఇరు వర్గాలకు చెందిన కలం రాజా మోహన్, అతడి తల్లి లక్ష్మి. అడ్డూరు ఆనంద్. అతడి తండ్రి భూలోక మధ్య ఘర్షణ జరిగింది. ఘటనా స్థలంలో చేతికి దొరికిన వస్తువులతో ఇరు వర్గాలు పరస్పదం దాడులు చేసుకున్నారు. రక్తం వచ్చేలా బలంగా కొట్టుకున్నారు. ఆనంద్, భూలోక, కలం రాజా మోహన్ తలలకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కొట్లాటలో గాయపడ్డ ముగ్గురునీ నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి శికిత్స నిమిత్తం తరలించారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కొత్తకోట ఎస్.ఐ శ్రీనివాస్ తెలిపారు.....

అప్పలరాజుపై పెట్టిన పీడి కేసును రద్దు చేయాలి

విశాలాంధ్ర-రాంబిల్లి: మండలం లో సిపిఎం పార్టీ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు పై ప్రభుత్వం, పోలీసులు పెట్టినటువంటి తప్పుడు పీడీ యాక్ట్ కేసును రద్దు చేయాలని, ఎం అప్పలరాజుని విడుదల చేయాలని సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాంబిల్లిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, జి దేవుడు నాయుడు మాట్లాడుతూ ఎం అప్పలరాజు తన జీవితాన్ని, పేద ప్రజలు, కార్మికులు, రైతులు అభ్యున్నతి కోసం, అనునిత్యం పనిచేస్తున్న, అప్పలరాజుపై ప్రభుత్వం ఇటువంటి తప్పుడు కేసులు పెట్టి, భయభ్రాంతులకు గురి చేయాలనుకోవడం అత్యంత దుర్మార్గమన్నారు. తీర ప్రాంత మత్స్యకారులకు న్యాయం చేయాలని, భూములు కోల్పోతున్న నిర్వాసితులకు చట్టప్రకారం నష్టపరిహారం అడిగారని, ఉపాధి కోల్పోయిన నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని అడిగారని తెలిపారు. ఈ ప్రాంతాన్ని విసతుల్యం చేసే, అనేక ప్రాంతాల్లో వ్యతిరేకించిన విషయాన్ని వెదజల్లేపరిశ్రమలు పెట్టవద్దని, అడుగుతున్నారని ఇటువంటి తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా పోలీస్ యంత్రాంగం తప్పుడు చర్యలు మానుకొని ప్రజలకు న్యాయం చేయాలని, అప్పలరాజు విడుదల చేయాలని పెద్దపెట్టిన నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు మన పల్లెకు-మన ఎమ్మెల్యే కార్యక్రమం

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని బాటజంగాలపాలెం,అసకపల్లి గ్రామాల్లో శుక్రవారం మన పల్లెకు-మన ఎమ్మెల్యే కార్యక్రమం జరుగుతుందని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కర్రి కనకరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశాబాబు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు బాటజంగాలపాలెం,11 గంటలకు అసకపల్లి లో జరుగుతుందన్నారు. గ్రామాల్లో సమస్యలు ఎమ్మెల్యే నేరుగా తెలుసుకొని, ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని చెప్పారు. సమస్యలు పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, కూటమి నాయకులు పాల్గొనాలని కోరారు.

30న కోదండ సీతారామ చంద్రమూర్తి గిరి ప్రదక్షిణ

విశాలాంధ్ర-మునగపాక:మండలంలోని రామగిరి కొండపై స్వయంభూగా వెలసిన శ్రీ కోదండ సీతారామ చంద్రమూర్తి గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఈ నెల 30న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ధనుర్మాసం లో భాగంగా ముక్కోటి ఏకాదశి పర్వదిన సం దర్భంగా గిరి ప్రదక్షిణకు అవసరమయ్యే చర్యలు తీసుకుంటున్నామన్నారు.30న సాయంత్రం 6 గంటలకు ఆలయ మెట్ల వద్ద నుంచి ప్రారంభమయ్యే గిరి ప్రదక్షిణ జగన్నాథపురం, నరేంద్రపురం, చెర్లోపాలెం గ్రామాల మీదుగా సుమారు 6 కిలోమీటర్ల మేర ప్రయాణం సాగుతుందని నిర్వాహకులు తెలిపారు.